# వైసిపి నాయకులు పచ్చి మోసగాళ్లు



- తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన బుద్దా వెంకన్న
- ఉత్సవాలపై వైసిపి నేతల కుట్రను బహిర్గతం చేసిన బుద్దా వెంకన్న.

విజయవాడ,సెప్టెంబర్ 16(ఆంధ్రప్రభ) : వైసీపీ నేతలు పచ్చి మోసగాళ్ళు కాబట్టే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దసరా ఉత్సవాలపై వైసీపీ నాయకులు చేస్తున్న కుట్రలను ఆయన బహిర్గతం చేశారు. అలాగే రాజధాని అమరావతి విషయంలో ప్రేలాపనలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో నగరంలోని ఫార్ఛ్యూన్ మురళి హోటల్‌లో విజయవాడ ఉత్సవ్ సన్నాహక సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న వైసిపి నాయకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

మీడియాతో మాట్లాడుతూ ఆయన, "పేర్ని నాని తన భార్య పేరు మీద బియ్యం నొక్కేసుకున్నారు. సీఎంగా రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు దేవాలయాల భూములను ఆక్రమించుకుని దోపిడి చేశారు. ఆ విషయాలపై పేర్ని నాని ఒక్కమాట కూడా మాట్లాడటం లేదు" అని ఆరోపించారు.విజయవాడ ఉత్సవాలను అడ్డుకోవడానికే వైసిపి నేతలు కుట్రలు పన్నుతున్నారని బుద్దా వెంకన్న మండిపడ్డారు. "ఉత్సవాల కోసం గొల్లపూడిలో లీజుకు స్థలాన్ని తీసుకున్నాం. కానీ ఈ విషయాన్ని కూడా వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వెల్లంపల్లి శీను మూడు సింహాలు ఎక్కడున్నాయో చెప్పాలి. నీ జాతకం రెడ్‌బుక్‌లో ఉంది. అవినాష్ నీ కబ్జాల జాతకం అంతా ప్రజలకు బహిర్గతం అయింది" అని దుయ్యబట్టారు. రాజధాని అంశంపై వైసిపి నాయకులు రోజుకో మాట మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. "ప్రజలు మోసగాళ్లని గుర్తించి వైసిపికి కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారు. ఇకపై 30 ఏళ్లపాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుంది. అమరావతి, గుంటూరు, విజయవాడ కలిపే రాజధానిగా వుంటుంది. ఈ అంశంపై పిచ్చి ప్రేలాపనలు చేస్తే ప్రజలు ఊరుకోరు" అని హెచ్చరించారు.వైసిపి నాయకులు రాజకీయాలను అడ్డంపెట్టుకుని ప్రజా ఆస్తులను దోచుకున్నారని బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు. "పేర్ని నాని సహా ఆ పార్టీ నాయకులు ఒక పథకం ప్రకారం ఉత్సవాలను అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నారు. కానీ ప్రజల ఆశీర్వాదం, కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో విజయవాడ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు.

# ఆటో కార్మికుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం

- ఎమ్మెల్సీ ఎండి ఉ రూహుల్లా



విజయవాడ,సెప్టెంబర్, 16 (ఆంధ్రప్రభ): సంపద సృష్టిస్తా... పేదలకు పంచుతా.. నా కాన్సెప్ట్ రిచ్ టు పూర్.. అంటూ ఎన్నికల ముందు ఊరూరూ తిరిగి ఊదరగొట్టిన చంద్రబాబు, అధికారంలోకి వచ్చాక ఆయన అసలు నైజం బయట పెట్టుకున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మహబూబ్ షేక్ విమర్శించారు. నగరంలోని తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంపద సృష్టి అనేది ఒక బూటకమని, పేదలకు పంచడం అనేది ఒక నాటకమని తన చేతలతో నిరూపిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆస్తులను పప్పు బెల్లాల మాదిరి ఆయన మనుషులకు కట్టబెడుతున్నారన్నారు. రాష్ట్రంలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకొనే చంద్రబాబు హయాంలో ఒక్క ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయలేదన్నారు. కానీ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. వాటిలో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలను వైఎస్ జగన్ 2023-24 విద్యా సంవత్సరంలో ప్రారంభించారన్నారు.. వైఎస్ జగన్ హయాంలోనే పూర్తి చేసిన పాడేరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ గత ఏడాది ప్రారంభమైందన్నారు. మరో 10 కాలేజీలు వివిధ దశల్లో నిర్మాణాలు ఉన్నాయని,. జగన్ హయాంలో చేపట్టి ప్రారంభమైన ఆరు కాలేజీల్లో 800 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ చదువుతున్నారని, మొదటి బ్యాచ్ విద్యార్థులు రేపటి నుంచి పరీక్షులు కూడా రాయనున్నారని గుర్తు చేశారు.

**CHANGE OF NAME**

I, **DODDA SRINIVAS** (Old Name), S/o Dodda Ranga Rao, D.No. 29-37-75, Goparaju Ramachandra Rao Street, Beside BigC, opp to Gorila doddi, Eluru Road, Vijayawada. NTR District. Andhra Pradesh 520002. I have changed my name as **DODDA SRINIVAS RAO** (New Name). Hereafter my name is known as **DODDA SRINIVAS RAO** (New Name)

**CHANGE OF SURNAME**

I, **AVUTAPALLI MADHAVI** (Old Name). W/o: A.Muralidhar, D.No.9-49, FF-3,Sri Venkata Sai Sadan, SER Center,Prasadampadu, Vijayawada, Krishna,Andhra Pradesh 521108.

I have changed my surname as **MADHAVI KOLLIMARLA (New Name).** Here after my name is known as **MADHAVI KOLLIMARLA (New Name).**

**CHANGE OF NAME**

I **MERIGA SATISH BABU** S/o Gnana Prakasam, R/o, D.No.5-6-59/86-12, Thammina Krishna Street,Chitti Nagar, Bhima navaripet, Vijayawada. My Daughter Name is **MERIGA SAHAANA,** but as per SSC Certificate **M.SAHAANA**. Hereafter her name is **MERIGA. SAHAANA.**

**CHANGE OF NAME**

I, **PAVANI KASANI** (Old Name), W/o SAHADEVUDU KASANI, Resident of Flat No. 101, Vijaya Residency, Medhar Bazar, Poranki – 521137, Penamaluru (Mdl.), Krishna (Dist.), Andhra Pradesh. I have changed my name as **PAVANI VENKATRAVAMMA KASANI** (New Name), W/o SAHADEVUDU KASANI. Hereafter, my name is known as **PAVANI VENKATRAVAMMA KASANI** (New Name), W/o SAHADEVUDU KASANI.

**ఆర్బిట్రేటర్ గారి ఎదుట**

మల్టిస్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 84 కింద

**A.R.C.544/2025**

ది రిపాట్రియేట్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ & డెవలప్మెంట్ బ్యాంక్ లిమిటెడ్, "రెప్కో బ్యాంక్" అని పిలువబడును. - పిటిషనర్

-Vs-

1. శ్రీ అబ్దుల్ రఖీబ్, అబ్దుల్ గఫూర్ గారి కుమారుడు
2. శ్రీమతి అబ్దుల్ షహనాజ్ బేగం, అబ్దుల్ రఖీబ్ గారి భార్య
3. శ్రీ పటాన్ చాన్ బాషా, పటాన్ అల్లాబక్షు గారి కుమారుడు - ప్రతివాదులు

**ప్రకటన ద్వారా నోటీసు**

టు,

1. శ్రీ అబ్దుల్ రఖీబ్, అబ్దుల్ గఫూర్ గారి కుమారుడు, **నివాసం:** డోర్ నం.3-135, గంగమ్మ ఆలయం వీధి దగ్గర, పెద్దపులిపాక, విజయవాడ - 521137. **వ్యాపారం:** M/S అమరావతి ట్రేడర్స్, పెద్దపులిపాక, విజయవాడ - 521137.
2. శ్రీమతి అబ్దుల్ షహనాజ్ బేగం, శ్రీ అబ్దుల్ రఖీబ్ గారి భార్య, **నివాసం:** డోర్ నం.3-135, గంగమ్మ ఆలయం వీధి దగ్గర, పెద్దపులిపాక, విజయవాడ - 521137.
3. 3. శ్రీ పటాన్ చాన్ బాషా, పటాన్ అల్లాబక్షు గారి కుమారుడు, **నివాసం:** డోర్ నం.3-124/1, పెద్దపులిపాక, విజయవాడ - 521137.

ఇందు మూలముగా తెలియజేయుచున్నది ఏమి అనగా, రిపాట్రియేట్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ బ్యాంక్ లిమిటెడ్, "రెప్కో బ్యాంక్"గా పిలువబడే సంస్థ, మీరు ప్రతివాదులపై A.R.C. నం.544/2025 లో క్లెయిమ్ పిటిషన్ దాఖలు చేసింది. **రూ.7,59,499/-** (రూపాయలు ఏడు లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై తొమ్మిది మాత్రమే) మొత్తాన్ని 30.06.2025 నాటికి వడ్డీతో సహా తిరిగి చెల్లించుటకై ఈ పిటిషన్ దాఖలు చేయబడింది. మీరు ప్రతివాదులు, ఈ క్లెయిమ్ పిటిషన్ లో ఎందుకు అనుమతించకూడదో చూపుటకై, అలాగే క్లెయిమ్ పిటిషన్ కు సంబంధించిన అన్ని ప్రధాన ప్రశ్నలకు సమాధానం ఇవ్వుటకై, 09-09-2025 తేదీన హాజరు కావలెనని నోటీసులు పంపబడ్డాయి. అయితే, ఆ నోటీసులు సర్వ్ చేయబడక తిరిగి వచ్చాయి లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా అందుకున్నప్పటికీ మీరు హాజరు కాలేదు.

కాబట్టి, ప్రతివాదులు అయిన మీరు **06 అక్టోబర్ 2025 తేదీన అనగా క్లెయిమ్ పిటిషన్ విచారణ రోజున ఉదయం 10.30 గంటలకు ఆర్బిట్రేషన్ సెంటర్, నం.18, సి.పి. రామస్వామి రోడ్, అల్వార్ పేట, చెన్నై - 600018** వద్ద హాజరుకావలెనని ఇక్కడ తెలియపరుస్తున్నాము.

పై తెలిపిన తేదీన మీరు హాజరు కానట్లయితే, ఈ ARC క్లెయిమ్ చట్టప్రకారం విచారణ చేయబడుతుంది మరియు తుది నిర్ణయం మీ గైర్హాజరీలోనే ఇవ్వబడుతుంది.

ఈ నోటీసు **09 సెప్టెంబర్ 2025** తేదీన మా కార్యాలయం సీల్ మరియు నా చే జారీ చేయబడినది.

సం/-
(కే.బి.కే. వాసుకి)
ఆర్బిట్రేటర్ వారి సంతకం

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 26-09-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942517292 | ఎర్రం శెట్టి మోహన్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

**ది స్వశక్తి మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్.** రిజిస్టర్డ్ నెం. 3069

డి.నెం. 40-4-5ఎ, జాస్తి వెంకటరత్నం వీధి, లబ్బీపేట, టిక్కిల్ రోడ్డు, విజయవాడ, ఎపి - 5200 010
Phone: 0866-2472630, 2472530. 94947 96530. E Mail: swasakthicoop.bank@gmail.com

**స్వాధీనత ప్రకటన**

(Rule 8(1) of security interest (enforcement) Rules 2002) (for immovable property)
Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act 2002

**Account No. : 100030430000728**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (దియాక్ట్) **ది స్వశక్తి మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (2)కు అనుబంధమైన రూల్స్ 8, 9 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత & తనఖాదారు : శ్రీ కాటేపల్లి నాగేశ్వరరావు,** తండ్రి : కృష్ణమూర్తి, చిరునామా : డి.నెం. 56-6-26/1, శ్రీసాయి నిలయ, 1వ అంతస్తు, జి-6, మారుతి కాలనీ, పటమట రైతు బజారు ప్రక్కన, పటమట, విజయవాడ - 520008. **హామీదారు : శ్రీమతి కాటేపల్లి జ్యోతిలక్ష్మి,** భర్త : నాగేశ్వరరావు, చిరునామా : చిరునామా : డి.నెం. 56-6-26/1, శ్రీసాయి నిలయ, 1వ అంతస్తు, జి-6, మారుతి కాలనీ, పటమట రైతు బజారు ప్రక్కన, పటమట, విజయవాడ - 520008 వారు ది. 30-04-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 24,96,674.00/- (అక్షరాలా ఇరవై నాలుగు లక్షల తొంభై ఆరు వేల ఆరు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 30-04-2025 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. డిమాండ్ నోటీసును ది. 30-04-2025న ఋణగ్రహీత మరియు తనఖాదారు / హామీదారునకు పంపించడం జరిగినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8,9 ప్రకారము **తేది. 12-09-2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ది స్వశక్తి మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ వారికి ది. 30-08-2025 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 23,09,836.00/-**(అక్షరాలా ఇరవై మూడు లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

**ఎ-షెడ్యూల్ :** ఎన్‌టిఆర్ జిల్లా, డి.ఆర్.ఓ., విజయవాడ, పటమట ఎస్.ఆర్.ఓ. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్, విజయవాడ టౌన్, ఆర్.ఎస్.నెం. 169/2, లేఅవుట్ ఎల్.పి. నెం. 50/80 మరియు 37/81, మున్సిపల్ వార్డు నెం. 32ఎఫ్, ప్రజెంట్ వార్డు నెం. 29, పాత అసిస్‌మెంట్ నెం. 35878 బి/6, కొత్త అసిస్‌మెంట్ నెం. 595153 వద్ద మొత్తం 1250 చ॥గ॥లు లేదా 1045.12 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఆస్తి నందు 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము దానికి చెందిన అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. **హద్దులు : తూర్పు :** మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం, **దక్షిణం :** 33 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** 33 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 33 అ॥ వెడల్పు రోడ్డు.

**బి-షెడ్యూల్ :** పై తెలిపిన ఎ-షెడ్యూల్ ఆస్తినందు నిర్మించిన అపార్ట్‌మెంట్ పేరు 'శ్రీ సాయి నిలయ' నందు 1275 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 200 చ॥అ॥ల కామన్ ఏరియాతో ఫ్లాట్ నెం. జి-6కి చెందిన యావదాస్తి, దానికి చెందిన పాత మున్సిపల్ వార్డు నెం. 32ఎఫ్, ప్రజెంట్ వార్డు నెం. 29, పాత అసిస్‌మెంట్ నెం. 35787 బి/6, కొత్త అసిస్‌మెంట్ నెం. 595153. **హద్దులు : తూర్పు :** ఖాళీ స్థలము, **దక్షిణం :** ఖాళీ స్థలము, **పడమర :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **ఉత్తరం :** కారిడార్ మరియు ఖాళీ స్థలము.

తేది : 12-09-2025 అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ ది స్వశక్తి మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్.

**ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్**

8బి, దోషి టవర్స్, 205, పూనమల్లె హైరోడ్, కీల్‌పాక్,చెన్నై-600 010, టెలీఫోన్ నెం.044-4565 0003

**స్వాధీనత ప్రకటన అనుబంధం IV (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ సంతకందారు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతడు /ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **"లాంఛనప్రాయంగా స్వాధీనం"** చేసుకోవడం జరిగింది.

| క్ర. సం | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/ల సహరుణగ్రహీత/ల & గ్యారంటర్ల పేరు | తనఖా ఆస్తుల యొక్క వివరణ | డిమాండు నోటీసు తేది | చెల్లించవలసిన బకాయి మొత్తం(రూ.) | స్వాధీనత చేపట్టిన తేదీ & రకం |
|---|---|---|---|---|---|---|
| 1. | AREPA L0129344 | 1. శ్రీ వేకనూరు వెంకట నాంచారయ్య & 2.శ్రీమతి వేకనూరు లక్ష్మి | దిగువ ఆస్తి యావత్తూ : ఎ షెడ్యూలు భూమి వద్ద ఉన్న ఆస్తి - క్రిష్ణా జిల్లా - ఎస్ఆర్ఓ చల్లపల్లి - నాగాయలంక మండలం - పర్రచివర గ్రామం - సర్వే నెం. 86/8 - డోర్ నెం. 3-60 121 చ.గ.లు లేదా 101.15 చ.మీ.ల విస్తీర్ణముతో సరిహద్దులు: భూమి మరియు భవనం మరియు సదరు ఆస్తికి జతచేయబడిన అన్ని ఇతర అనుబంధాలు. **సరిహద్దులు: ఉత్తరం:** ఆర్ & బి రోడ్డు, **దక్షిణం:** వేకనూరు శివకుమారికి చెందిన ఆస్తి, **తూర్పు:** బి షెడ్యూలు భూమినకు చెందిన ఆస్తి, **పడమర:** వేకనూరు నీలవేణికి చెందిన ఆస్తి. | 18-07-2024 | **రూ.9,53,344/-** (తొమ్మిది లక్షల యాభై మూడు వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) 05.09.2025 నాటికి | 15-09-2025 లాంఛనప్రాయ స్వాధీనత |
| 2. | AREPA L0148887 | 1. శ్రీ ముత్యాల శివ నాగేశ్వర రావు & 2. శ్రీమతి ముత్యాల లక్ష్మి నాగకీర్తి | దిగువ ఆస్తి యావత్తూ : క్రిష్ణా జిల్లా - ఎస్ఆర్ఓ చల్లపల్లి - మోపిదేవి మండలం - మెరికనపల్లి గ్రామ పంచాయతీ - మెరికనపల్లి గ్రామం - డి.నెం. 92 - డోర్ నెం. 1-126 అసెస్‌మెంట్ నెం.126 242 చ.గ.లు విస్తీర్ణముతో సరిహద్దులు: భూమి మరియు భవనం మరియు సదరు ఆస్తికి జతచేయబడిన అన్ని ఇతర అనుబంధాలు. **సరిహద్దులు: ఉత్తరం:** 3 చ.గ.ల వెడల్పు త్రోవ మార్గము, **దక్షిణం:** మెరికనపల్లి విష్ణురావు యొక్క ఆస్తి, **తూర్పు:** ఎగ్జిక్యూటెంట్ యొక్క మిగతా భూమి, **పడమర:** ముత్యాల సుందర రామయ్య యొక్క ఆస్తి. | 22-05-2025 | **రూ.7,68,067/-** (ఏడు లక్షల అరవై ఎనిమిది వేల అరవై ఏడు రూపాయలు మాత్రమే) 05.09.2025 నాటికి | |

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు. ఒకవేళ ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండగలరు. హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడం జరుగుచున్నది.

సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : పర్రచివర & మెరికనపల్లి ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్